పిల్లల కొరకు బైబిలు

బహుమతులు



# దేవునిచేత పంపబడిన ఒక మనుష్యుడు

వ్రాసిన వారు: Edward Hughes

వివరించిన వారు: Byron Unger; Lazarus

దత్తత చేసుకున్న వారు: E. Frischbutter; Sarah S.

అనువాదము చేసినవారు: Paul Prabhakar P.

సమర్పించు వారు: Bible for Children
www.M1914.org

©2017 Bible for Children, Inc.
అనుమతి: ఈ కథను మీరు అమ్మనంత వరకు దీనిని ముద్రించు
టకు మరియు అనుకరించుటకు హక్కు కలదు.

ఒక దినాన్న దేవుని మందిరములో వృద్ధయాజకుడైన జెకర్యా ధూపము వేయుచున్నాడు. మందిరము బయట ప్రజలు ప్రార్ధన చేయుచుండగా జెకర్యా దేవుని దూతను చూచి భయపడ్డాడు.



“నీవు  భయపడవద్దు” అని దేవదూత జెకర్యాతో చెప్పాడు. “దేవుడు నీవద్దకు నన్ను పంపించాడు. నీ భార్య ఒక కుమారుని కంటుంది.



అతనికి యోహాను అని పేరు పెట్టు. అతడు పుట్టినది మొదలుకొని పరిశుద్ధాత్మతో నిండుకొనినవాడై

అవిధేయులైన అనేకులను దేవుని యొద్దకు త్రిప్పును.”




బయట ఉన్న ప్రజలు ఆశ్చర్యపడ్డారు.
“మాతో మాట్లాడు జెకర్యా” అని
అన్నారు. దేవుని మాటను
నమ్మనందున జెకర్యా తనకు
కుమారుడు పుట్టేవరకు
మాట్లాడలేడని ...


... గబ్రియేలు దూత జెకర్యాతో
చెప్పిన విషయం వారికి
తెలియలేదు. తన భార్య
వృద్ధురాలైనందున పిల్లలను
కనలేదని జెకర్యా
అనుకున్నాడు.

దేవదూత తనకు చెప్పిన విషయాలన్నింటిని ఒక పలక మీద వ్రాసాడు. జెకర్యా భార్యయైన ఎలీసబెతు ఇందుకు ఆశ్చర్యపడింది. వారు పిల్లలకోసం ఎంతోకాలంగా ప్రార్థిస్తున్నారు. ఈవృద్ధాప్యంలో వారికి పిల్లలు పుడతారా?





త్వరలోనే దేవుడు
తనకు బిడ్డను
ఇవ్వబోతున్నాడని
తెలిసికొని ఎలీసబెతు
దేవుని స్తుతించింది.
ఒక దినాన్న తన
బంధువైన మరియ
ఎలీసబెతును
దర్శించింది.
మరియ కూడా
గర్భంతో ఉంది.



మరియ ఎలీసబెతుకు వందనము
చేయగా ఎలీసబెతు గర్భములో ఉన్న
శిశువు ఆనందముతో గంతులు
వేశాడు. అప్పుడు ఆమె
పరిశుద్ధాత్మచేత
నింపబడినది.
వారిద్దరూ
సంతోషంతో
దేవుని స్తుతించారు.



దేవుడు వాగ్దానం చేసిన ప్రకారం
వృద్ధాప్యంలో ఎలీసబెతు ఒక
కుమారుడు జన్మించాడు.
“పిల్లవాడికి తండ్రియైన
జెకర్యా పేరు పెట్టమని
కొంతమంది
యాజకులు
అన్నారు.”



జెకర్యా దేవుని ఆజ్ఞను
జ్ఞాపకము చేసుకొని “పిల్లవానికి
యోహాను” అను పేరు పెట్టమని
పలక మీద వ్రాశాడు. జెకర్యాకు
వెంటనే మాటవచ్చింది.
అప్పుడతడు దేవుని
స్తుతించాడు.


యోహాను పెరిగి
పెద్దవాడై గొప్పదైవజనుడైన
ఏలీయాలాగా అయ్యాడు. తన
ప్రజలను ఆశీర్వదించుటకు
మెస్సీయా త్వరగా వస్తున్నాడని
యోహాను ప్రజలకు
ప్రకటించాడు.


“మారుమనస్సు పొందండి,
పాపములను విడిచిపెట్టండి”
అని ప్రకటించిన యోహానును
ఆనాటి యూదా మతనాయకులు
ద్వేషించారు. తమ పాపములను
ఒప్పుకోవడం వారికిష్టంలేదు.

కొందరు యోహానును బాప్తీస్మమిచ్చు యోహాను అని పిలిచారు. ఎందుకంటే పాపముల విషయమై పశ్చాత్తాపపడిన వారికి ఆయన నీటిలో బాప్తీస్మమిస్తున్నాడు.
ఒక దినాన్న యేసు బాప్తీస్మము పొందుటకై యోహాను వద్దకు వచ్చాడు.



యోహాను యేసుతో  “నేను నీచేత బాప్తీస్మము పొందవలసినవాడిని” నీవు నాచేత బాప్తీస్మము పొందుతావా అని యేసును నివారింపచూశాడు.

అందుకు యేసు యోహానుతో ఈలాగు కానిమ్మని అన్నాడు.

అప్పుడు యోహాను యేసుకు బాప్తీస్మమిచ్చాడు.



యేసు బాప్తీస్మము
పొందిన వెంటనే
పరిశుద్ధాత్మ
శరీరాకారముతో
పావురమువలె
యేసుమీదికి దిగివచ్చాడు.
ఇది దేవుని సూచన.
యోహాను యేసును
“లోకపాపములను
మోసికొనిపోవు దేవుని
గొఱ్ఱెపిల్ల” అని అన్నాడు.



యోహాను అనేకమందిని దేవుని యొద్దకు నడిపించాడు. కాని దుష్టుడైన హేరోదు



రాజు యోహానును చెరసాలలో బంధించాడు. “నీ తమ్ముడి భార్యయైన హేరోదియను నీవు ఉంచుకొనుట పాపం” అని హేరోదును యోహాను గద్దించాడు.



యోహాను నీతిమంతుడైన దైవజనుడని హేరోదుకు తెలుసు, కాని పాపము చేయుట మానలేదు. యోహాను హేరోదుకు భయపడక అతని పాపమును ఖండించుచూ ప్రకటించెను.

తన పుట్టినరోజున అతిథులకు హేరోదు గొప్పవిందు చేయించాడు. హేరోదియ కుమార్తె నాట్యంచేసి హేరోదును సంతోషపరచింది. “నీకేం కావాలో అడుగు” “రాజ్యములో సగము మట్టుకైనా సరే” నేను నీకిస్తాను అని హేరోదు ఆమెతో

అన్నాడు.





“నేనేమి
అడగాలి?” అని
ఆమె అనుకుంది.
యోహానుని
ద్వేషించిన ఆమె
తల్లి (హేరోదియ)
యోహాను తలను
తెగగొట్టించి
ఇవ్వమని
అడగమంది.

“బాప్తీస్మమిచ్చు యోహాను
తలను పళ్ళెంలో పెట్టి
నాకిప్పించండి” అని
ఆ అమ్మాయి
హేరోదును
కోరింది.



దానికి హేరోదు ఎంతో బాధపడ్డాడు, అయినను తన అహాన్ని జయించలేక “యోహాను తలను తెగగొట్టి తీసుకురండి” అని ఆజ్ఞాపించాడు. సైనికులు అతను చెప్పినట్లే చేశారు.



దేవునికొరకు ధైర్యముగా
నిలబడిన నమ్మకమైన సేవకుడు
యోహాను శవాన్ని అతని
శిష్యులు తీసుకువెళ్ళి
పాతిపెట్టారు.
యేసు తమను
ఈ దుఃఖములో
ఆదరిస్తాడని
బహుశా వారికి
తెలుసు.



దేవునిచేత పంపబడిన ఒక మనుష్యుడు

ఈ కథను మనము బైబిలులో

మార్కు 6, లూకా 1, 3

అధ్యాయములలో చూడగలము

“నీ వాక్యములు వెల్లడి అగుటతోడనే వెలుగుకలుగును” కీర్తనలు 119:130

ముగింపు

ఈ బైబిల్ కథ మనలను సృష్టించిన అద్భుతమై దేవుని గూర్చి తెలియచేస్తుంది మరియు ఆయన ఎవరో నువ్వు తెలుసుకోవాలని కోరుకుంటున్నాడు. దేవునిక తెలుసు మనము చెడుపనులు చేసియున్నాము అని, ఆయన వాటిని పాపము అని పిలుస్తాడు, పాపమునకు శిక్ష మరణము, కాని దేవుడు నిన్ను బహుగా ప్రేమించి తన ఏకైక కుమారుడైన యేసును సిలువపై నీ శిక్షను భరించుటకును మరియు మరణించుటకును పంపబడెను. పిమ్మట యేసు సజీవుడై పరలో కమును, గృహమునకు వెళ్ళెను. నీవు యేసుని నమ్మి నీపాపములను క్షమించుమని అడిగిన యెడల ఆయ నివసించును. న నిశ్చయముగా క్షమించును. ఆయన వచ్చి నీలో మరియు నీవు యుగ్నయుగ్నముల వరకు ఆయనతో జీవించెదవు.

నీవు ఇది సత్యమని నమ్మినట్లు అయితే దేవునికి ఈలాగ్లు చెప్పుము:
ప్రియమైన యేసు, మీరు దేవుడని నేను నమ్ముచున్నాను. మరియు
నా పాపముల కొరకు నీవు మనిషిగా పుట్టి మరణించి మరియు
మరలా సజీవుడైనావు. దయచేసినాజీవితములోనికి రమ్ము మరియు నా
పాపములను క్షమించుము, ఆ విదముగా నేను కొత్త జీవితమును పొదె
దను, ఒక రోజున నీతో యుగ్నయుగ్నముల వరకు ఉందును. నేను నీ
బిడ్డగా జీవించుటకును మరియు నీకు లోబడుటకును నాకు సహాయ
ము చేయుము.ఎల వరకు ఉండుదును. నేను నీ బిడ్డగా జీవించుటకున
ు మరియు నీకు లోబడుటకును నాకు సహాయముచేయుము.

ప్రతీ దినము బైబిలు చదివి దేవునితొ మాట్లాడుము!

యెహాను 3:16